
ఉపనిషత్తులు

# భావనోపనిషత్



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని తెలుగు భక్తి వెబ్ సైట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ ఫౌండేషన్ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంథాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) తెలుగు భక్తి వారి వెబ్ సైట్: www.telugubhakti.com
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో తెలుగు భక్తి వారి సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Helpline/WhatsApp: 9042020123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## తెలుగు భక్తి వారి వెబ్ సైట్:

## http://www.telugubhakti.com/



Telugu Bhakti Slokas

www.telugubhakti.com/telugupages/main.htm

# Telugu Bhakti Pages

www.telugubhakti.com

**Best viewed with screen settings 1280X1024 pixels**

**Scriptures, Slokas and Stotras**

Adi Sankaracharya
Aditya
Adwaitam
Ayyappa
Bhagavad Geetha
Bammera Pothana
Bhagavatam
Brahma Sutras
Durga
Dattatreya
Ganesh
Gayatri
Guru
Hanuman
Hindu Marriage System
Krishna
Lakshmi
Mahabharat
Mantrapushpam
Narada Bhakti Sootralu
Nava Grahas
Patanjali Yoga Sootralu
Raghavendra
Rama
Ramayanam
Rama Geeta
Saraswathi
Sandharbha
Satya Sai
Shirdi Sai
Siva
Slokas with meaning
Subrahmanya
Suktas
Sundara Kanda
Venkatesa
Vishnu
Vratas
Upanishads
Rigveda
Samhitaanuvadam
(Yoga Paranga)
Vyasa Bhagavatam

**General**

Appeal and Objectives
Bala Basha
Bhakti Celebrities
Bhakti Classicals
Bhakti Links
Book Reviews
Jeji Mamayya Patalu
Chatuvulu
Dasa Mudrani
Divine Guidance of Satya Sai
Kavitha Kadambam
Keerthanalu
Koonalamma Padalu
Prasnalu - Javaabulu
Naturopathy
Rishi Vani
Sai Krishna's Art
Satakalu
Swamiji
Tatvalu
Telugu Special
Useful Links
Value Education
Web Hunt
Hindu Cultural
Questions & Answers
Yoga
Yoga Mudralu Bandhalu
Yogasanas (Detailed)

**Downloads**

Audio Downloads
Bhakti Screen Savers
Printer Friendly Page

**Pravachanaalu**

Bhaja Govindam
Bhasmo Dhulita Vigrahaya
Karma Siddhantam
Class Prayers
Kenopanishad
Sri Narasimha Charitram
Soundarya Lahari
Ramana Saranagathi
Vivekachoodamani

**Specials**

Annamayya Pada Visleshana
Monthly
Satsang
Chinna Kathalu
Class Prayers
Human Relations
Nadiche Devudu
Stories of Alwars
Stories of Bhaktas
Stories of Indian Sages
Stories of Nayanars
Sankara Vangmayamu
Special Articles
Hinduism and Mantras
Personality Development

Join Bhakti Group

Statistics of page views

[About us][Mission][People][Links][Books][Guest Book][Contact]

# అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.



మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014



# భావనోపనిషత్

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః

భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః

స్థిరైరంగై స్తుష్టువాగ్ంసస్తనూభిః

వ్యశేమ దేవహితం యదాయుః

స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః

స్వస్తి నః పూషా విశ్వవేదాః

స్వస్తి న స్తార్క్ష్యో అరిష్టనేమిః

స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ॥

ఓ దేవతలారా ! మా చెవులు శుభాన్నే వినుగాక ! యజ్ఞ కోవిదుల మైన మేం మా కళ్లతో శుభాన్నే చూస్తాంగాక ! మీ స్తోత్రాలను గానం చేస్తూ మాకు నియమితమైన ఆయుష్కాలాన్ని పరిపూర్ణమైన ఆరోగ్యంతో, బలంతో గడుపుతాం గాక ! శాస్త్రప్రశంసితుడైన ఇంద్రుడు, సర్వజ్ఞుడైన సూర్యుడు, ఆపదలనుండి రక్షించే తార్క్ష్యుడు (గరుత్మం

తుడు), మా బ్రహ్మవర్చస్సును పాలించే బృహస్పతి మాకు శాస్త్రాధ్యయనంలో , అందు చెప్ప బడిన సత్యానుష్ఠానంలో అభ్యుదయాన్ని ఒసగుతారు గాక !

1వ బ్రాహ్మణం : శ్రీ గురుః సర్వకారణభూతా శక్తిః ॥

సర్వానికి మూలకారణమైన శక్తి గురుదేవుడు.

2వ బ్రాహ్మణం : తేన నవ - రంధ్ర-రూపో దేహః ॥

కోరదగని, లోపభూయిష్టమైన ఈ మాయా ప్రపంచము

సద్గురువు (లలితా పరమేశ్వరులు) వల్లనే ఛేధింపబడుతుంది

3వ బ్రాహ్మణం : నవచక్రరూపం శ్రీచక్రం ॥

శ్రీ చక్రంలో తొమ్మిది చక్రములున్నాయి.

4వ బ్రాహ్మణం : వారాహీ పితృరూపా కురుకుల్లా బలిదేవతా మాతా॥

వారాహీ సర్వసైన్యాధ్యక్షురాలు, నియంత మరియు తండ్రి,

బలులను స్వీకరించే కురుకుళ్ళాదేవి తల్లి వంటిది.

5వ బ్రాహ్మణం : పురుషార్థాః సాగరాః ॥

ధర్మశాస్త్రాలు విధించే పురుషార్దాలు సముద్రము వంటివి

6వ బ్రాహ్మణం : దేహో నవరత్నద్వీపః ॥

ఈ శరీరము నవరత్నములతో కూడిన ద్వీపము.

7వ బ్రాహ్మణం : త్వగాది సప్తధాతు రోమసంయుక్తః ॥

ఈ శరీరము చర్మము మొదలైన సప్తధాతువులతోను,

రోమాలతోను కూడినది.

8వ బ్రాహ్మణం : సంకల్పాః కల్పతరవః తేజః కల్పకోద్యానమ్ ॥

సంకల్పాలే కల్పతరువులు. మనస్సే కల్పతరువులతో కూడిన

తోట.

9వ బ్రాహ్మణం రసనయా భావ్యమానాః మధురామ్ల తిక్తకటు కషాయ లవణ రసాః షడృతవః ॥

నాలుకకు తెలిసే షడ్రుచులే (తీపి, పులుపు, వగరు, కారము, చేదు, ఉప్పు) షడ్రతువులు.

10వ బ్రాహ్మణం : జ్ఞానమర్ఘ్యం, జ్ఞేయం హవిః, జ్ఞాతా హోతా, జ్ఞాతృ-జ్ఞాన-జ్ఞేయానాం అభేదభావనం శ్రీ చక్రపూజనం ॥

జ్ఞానం విలువైనది., తెలుకోవలసినది ఆహుతి. తెలుసుకొనే వ్యక్తి ఆహుతుల నర్పించే హోత. ఈ మూడింటినీ ఏకం అని భావించడమే శ్రీ చక్రపూజ.

11వ బ్రాహ్మణం : నియతిః శృంగారాదయో రసాః అణిమాదయః ॥

అద్వైతానుభవములో జీవుడు తన నిజస్థితిని తెలుసుకొని అనుభవించ ఆనందమే నియతి. శృంగారాది రసములు, అణిమాది సిద్ధులు అద్వైతరసానందానికి ప్రతికూలములు.

12వ బ్రాహ్మణం : కామ క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్య పుణ్య పాపమయాః బ్రాహ్మ్యాద్యష్టశక్తయః ॥

కామం, క్రోధం, లోభం, మోహం, మదం, మాత్సర్యం, పాపం, పుణ్యం అనబడే ఈ ఎనిమిది సాధకునిలోని దివ్యత్వాన్ని హరించే శత్రువులు.

13వ బ్రాహ్మణం : ఆధార నవకం ముద్రాశక్తయః ॥

మానవశరీరములోని తొమ్మిది ఆధారచక్రాలే, తొమ్మిది ముద్రాశక్తులు. ఇవి భూపురంలో మూడవ రేఖమీద ఉన్నాయి.

14వ బ్రాహ్మణం : పృథివ్యప్తేజో వాయ్వాకాశ శ్రోత్ర త్వక్ చక్షు ర్జిహ్వా ఘ్రాణ వాక్ పాణిపాద పాయూపస్థాని

మనోవికారాః కామాకర్షిణ్యాది షోడశ శక్తయః ॥

పంచభూతాలు, పంచజ్ఞానేంద్రియాలు, పంచకర్మేంద్రియాలు, మనోవికారాలు (కామాకర్షిణి, బుద్ధ్యాకర్షిణ, అహంకారాకర్షిణ, శబ్దాకర్షిణి, స్పర్శాకర్షిణి, రూపాకర్షిణి, రసాకర్షిణి, గంధాకర్షిణి, చిత్తాకర్షిణి, ధైర్యాకర్షిణి, స్మృత్యాకర్షిణి, నామాకర్షిణి, బీజాకర్షిణి, ఆత్మాకర్షిణి, అమృతాకర్షిణి, శారీరాకర్షిణి) మొదలైనవి పదహారు శక్తులు.

15వ బ్రాహ్మణం : వచనాదాన గమన విసర్గానంద హానోపాదానో
పేక్షాఖ్య బుద్ధయో--నంగ కుసుమాద్యష్టౌ

మాట్లాడం, పట్టుకోవడం, నడవడం, విసర్జించడం, సృజనానందం, తప్పించుకోవడం, స్వీకరించడం, నిర్లిప్తత అనే పేర్లతో తెలియబడే శక్తులు ఎనిమది (అనంగ, కుసుమ, అనంగమేఖల, అనంగ మదనాతుర, అనంగరేఖ, అనంగవేగిని, అనంగాంకుశ, అనంగమాలిని అనే దేవతలు) .

16వ బ్రాహ్మణం : ఆలంబుసా కుహూర్విశ్వోదరా వారణా హస్తి
జిహ్వా యశోవతీ పయస్వినీ గాంధారీ పూషా
శంఖినీ సరస్వతీడా పింగళా సుషుమ్నా చేతి
చతుర్దశ నాడ్యః సర్వ సంక్షోభిణ్యాది చతుర్దశ శక్తయః ॥

ఆలంబుసా, కుహు, విశ్వోదర, వారణ, హస్తి జిహ్వా, యశోవతి, పయస్విని, శంఖిని, గాంధారి మరియు పూషా, సరస్వతీ ఇడ, పింగళ, సుషుమ్న ఆనే పద్నాలుగు నాడులు పద్నాలుగు శక్తులు.

17వ బ్రాహ్మణం : ప్రాణాపాన వ్యానోదాన సమాన నాగ కూర్మ

కృకర దేవదత్త ధనంజయ దశవాయవో సర్వ
సిద్ధిప్రదాది బహిర్దశార దేవతాః ॥
ప్రాణ, అపాన, సమాన, వ్యాన, ఉదాన, నాగ, కూర్మ, కృకర, దేవదత్త, ధనంజయ అనే పది వాయువులు బాహ్య దశకోణ చక్రంలో నివశించే సర్వసిద్ధి ప్రద మొదలైన దేవతలు.

18వ బ్రాహ్మణం : ఏతద్వాయు సంసర్గ కోపాధిభేదేన రేచకః పాచకః
శోషకో దాహకః ప్లావక ఇతి ప్రాణ ముఖ్యత్వేన
పంచధా జఠరాగ్నిర్భవతి ॥
ప్రాణముచే నడుపబడే వాయువులు వేరు వేరు ఉపాధుల ద్వారా జఠరాగ్ని స్పృశించడంవల్ల అది ఖాళీచేసేది, జీర్ణం చేసేది, ఎండబెట్టేది, దహించేది, తడిపేది అనే ఐదు అగ్ని కళలుగా విభజించ బడింది.

19వ బ్రాహ్మణం : క్షారకః ఉద్గారకః క్షోభకో జృంభకోమోహక
ఇతి నాగ ప్రాధాన్యేన పంచవిధాః తే మనుష్యాణాం
దేహగా భక్ష్య - భోజ్య - చోష్య - లేహ్య -
పేయాత్మక - పంచవిధమన్నం పాచయంతి ॥
తినివేసేది, పైకి చిమ్మేది, భాధించేది, విజృంబింపచేసేది, కరిగింపచేసేది అనే ఈ ఐదు అగ్నులు నమలడం, చప్పరించడం, పీల్చడం, నాకడం, త్రాగడం అనే క్రియలద్వారా ఆహారాన్ని జీర్ణం చేసుకోడానికి సహాయపడతాయి.

20వ బ్రాహ్మణం : ఏతా దశ వహ్నికలాః సర్వజ్ఞాద్యా
అంతర్దశార దేవతాః ॥

అగ్నిలోని పది అంశములు సర్వజ్ఞ మొదలైన, పదికోణాలు కలిగిన లోపలి చక్రంలోని ( సర్వజ్ఞ , సర్వశక్తి, సర్వైశ్వర్య ప్రద, సర్వజ్ఞానమయి, సర్వవ్యాధి వినాశిని, సర్వాధార, స్వరూప, సర్వపాపహర, సర్వానందమయి, సర్వరక్షా రూపిణి, సర్వేప్సిత దాయిని అనే పది దేవతలు).

21వ బ్రాహ్మణం : శీతోష్ణ సుఖదుఃఖేచ్ఛా సత్వరజస్తమో వశిన్యాది శక్తయో-ష్టౌ ॥

చలి, వేడి, సుఖం, దుఃఖం, ఇచ్ఛ, సత్వ, రజస్సు, తమస్సు అనే గుణాలు - వశిని మొదలయిన అష్టశక్తులు.

22వ బ్రాహ్మణం : శబ్దాది తన్మాత్రాః పంచ పుష్పబాణాః ॥

23వ బ్రాహ్మణం : మన ఇక్షు ధనుః ॥

24వ బ్రాహ్మణం : రాగః పాశః ॥

25వ బ్రాహ్మణం : ద్వేషోంకుశః ॥

శబ్దం, రసం, రూపం, గంధం, సర్శ అనే తన్మాత్రలు ఐదు పుష్పబాణాలు, మనస్సే చెరకు విల్లు, రాగమే బంధించే పాశము, ద్వేషమే అంకుశము.

26వ బ్రాహ్మణం : అవ్యక్త మహదహంకారాః కామేశ్వరీ, వజ్రేశ్వరీ భగమాలిన్యో-న్తస్త్రికోణగా దేవతాః ॥

లోపలి త్రిభుజం యొక్క దేవతలు... అవ్యక్తము,సమిష్టిజ్ఞానము, సమిష్టి అహంకారము. వీరే కామేశ్వరి, వజ్రేశ్వరి మరియు భగమాలినులు.

27వ బ్రాహ్మణం : నిరుపాధిక సంవిదేవ కామేశ్వరః ॥

పరిమితిలేని శుద్ధచైతన్యమే జగదీశ్వరుడు - కామేశ్వరుడు.

28వ బ్రాహ్మణం : సదానంద పూర్ణైవ స్వాత్మా పరదేవతా లలితా॥

మధురమైన, లలితమైన, మృదువైనతల్లి లలిత. నిత్యమూ ఆనందముతో పరవశించి నర్తించేది లలిత.

29వ బ్రాహ్మణం : లౌహిత్య మేతస్య సర్వస్య విమర్శః ॥

శ్రీ లలితాదేవి యొక్క ఎరుపుదనమే సమస్త లోక విస్తరణకు మూలకారణము.

30వ బ్రాహ్మణం : అనన్య చిత్తత్వేన చ సిద్ధి: ॥

అన్యఆలోచనలేని ఏకాగ్రత వల్ల సిద్ధి లభిస్తుంది.

31వ బ్రాహ్మణం : భావనాయాః క్రియాః ఉపచారాః ॥

ధ్యానించడం అనే క్రియలే దేవీ ఉపచారాలు.

32వ బ్రాహ్మణం : అహం త్వమస్తి నాస్తి కర్తవ్యమకర్తవ్య
ముపాసితవ్యమితి వికల్పానా మాత్మని
విలాపనం హోమః ॥

నేను, నీవు, ఉంది, లేదు చెయ్యదగినది - చేయకూడనిది. పూజింప దగినది మొదలైన భావాలనీ ఆత్మలో లీనం చెయ్యడం నిజమైన హోమం.

33వ బ్రాహ్మణం : భావనా విషయాణా మభేదభావనా తర్పణమ్ ॥

వస్తువులు, వాటి సంబంధించిన ఆలోచనలు వేరు కావనీ, అవన్నీ ఒకటేననీ తెలుసుకోడమే నిజమైన తర్పణము.

34వ బ్రాహ్మణం : పంచదశ తిథిరూపేణ కాలస్య పరిణామావ లోకనమ్ ॥

కాలచలనము పదిహేను తిథులుగా పరిణామం చెందడం వల్ల గ్రహగతులేర్పడుతున్నాయి.

35వ బ్రాహ్మణం : ఏవ ముహూర్తత్రితయమ్, ముహూర్తద్వయమ్,
ముహూర్తమాత్రమ్ వా భావనాపరో జీవన్ముక్తో

భవతి స ఏవ శివయోగీతి గద్యతే ॥

ఈ విధంగా యే సాధకుడైనా మూడు, రెండు లేక ఒక ముహూర్త కాలమైనా ధ్యానిస్తే జీవన్ముక్తుడౌతాడు. అతడే శివయోగి.

36వ బ్రాహ్మణం : కాదిమతేన అంతశ్చక్రభావనా ప్రతిపాదితా ॥

కాది మతము (వీటినే వామాచారము, సమయాచారమనీ పిలుస్తారు.) అంతశ్చక్రం పై ధ్యానం ప్రతిపాదిస్తుంది.

37వ బ్రాహ్మణం : య ఏవం వేద సో-థర్వశిరో-ధీతే ॥
ఎవరు దీనిని తెలుసుకుంటారో, వారు అథర్వవేదానికి ముఖమువంటి భావనోపనిషత్తుని అధ్యయనం చేసినట్లే.

****